


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA
RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 32 | 11-04-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలలు

**రోజుకో బిడ్డ చనిపోతున్నా చలనం లేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్‌పి విమర్శలు**

అసమర్ధ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు.

2



## ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా

ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు.

2




## ముంబై ఎయిర్‌పోర్టులో 29 కిలోల బంగారం సీజ్

ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 29 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. దీని విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. కెన్యాలోని నైరోబీ నుంచి ఈ బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ముంబై విమానాశ్రయం లో భారీ ఎత్తున బంగారాన్ని అక్రమంగా తీసుకొస్తున్నారని డీఆర్ఐ అధికారులకు సమాచారం అందింది.

2

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

**మీతో కలిసి పని చేయమని చెప్పిండు**

**ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ**

**ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకరించిన కెసిఆర్**

2 లో..



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.





## ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

**రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులతో విస్తుపోయే నిజాలు**

**75శాతం మంది రౌడీషీటర్లు గంజాయి బానిసలుగా గుర్తింపు**



హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెళి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.



2

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

**నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన భారీగా బందోబస్తు ఏర్పాటు**

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

**ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో**

**గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా**

**కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు**

**రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం**

**జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది**

**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



వివరాలు 2 లో..

**కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు.**

మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయ వద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శిం చారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు.

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

**మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు**

**వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి**

తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు.




2

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

## రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులతో విస్తుపోయే నిజాలు

## 75శాతం మంది రౌడీషీటర్లు గంజాయి బానిసలుగా గుర్తింపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెళి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు, రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదటి విడతలో సుమారు 250 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసిన 250 మందిలో ఏకంగా 190 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. అంటే సుమారు 75శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు స్పష్టమవుతోంది. పాజిటివ్ వచ్చిన వారిలో ఎక్కువ మంది గంజాయికి అలవాటు పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నేరస్థులను కేవలం జైలుకు పంపడం ద్వారా మార్పురాదని సీపీ సజ్జనార్ భావించారు. ఈ సమస్యను మూలాల నుంచి తొలగించాలని నిర్ణయించారు.



డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన రౌడీషీటర్లను పోలీసులు వెంటనే రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలిస్తున్నారు. వారిని మత్తు నుంచి బయట పడేసి, సాధారణ పౌరులుగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశం. వెస్ట్ జోన్ పరిధిలో 20 మందికి పాజిటివ్ రావడంతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి విచారిస్తున్నారు. రౌడీషీటర్లకు గంజాయి, ఇతర డ్రగ్స్ ఎక్కడి నుంచి అందుతున్నాయి?, వీటి వెనుక ఉన్న ప్రధాన నిందితులు ఎవరు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో రౌడీషీటర్లు విచక్షణ కోల్పోయి దాడులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మత్తులో ఉన్నప్పుడు నేరం చేసేందుకు ఏమాత్రం వెనుకాడకపోవడంతో భాగ్యనగరంలో అశాంతి నెలకొంటోంది. ఈ క్రమంలో డ్రగ్ టెస్టులు నిర్వహించడం ద్వారా వారిని కట్టడి చేయడమే కాకుండా, మత్తు నెట్‌వర్క్‌ను ఛేదించవచ్చని పోలీసులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రౌడీషీటర్లే కాకుండా, డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్లపై కఠినమైన పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు సిద్ధమవు తున్నారు. నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. ఈ భారీ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలలు

## రోజుకో బిడ్డ చనిపోతున్నా చలనం లేదు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్‌పి విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి వారం ఒక ఆటో డ్రైవర్, ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ప్రతి వారం 17 పాఠశాలలు మూత పడుతున్నాయి. కానీ ప్రతిరోజూ కాంగ్రెస్ పాలకులు రూ.25 కోట్లు వాళ్ల జేబుల్లో వేసుకుంటున్నారని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 373 ఎకరాల భూమిని నాదర్‌గుల్‌లో కబ్జా చేశారు. స్థానిక రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. అందుకే ప్రజలందరు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అవినీతి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా

## మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి వెళ్లి రైతులతో ఓపికతో కూర్చొని రైతులకు నచ్చజెప్పాను. ఒక్కో సందర్భంలో రాత్రి 10 అయ్యేది అన్నారు. వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే బాగు పడుద్దని, రైతులకు విజ్ఞప్తి చేసి కాళ్లు మొక్కుతానని విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని పేర్కొన్నారు. అంత ఓపికగా కూర్చుంటే రైతులు భూములు ఇచ్చారు. అది వదిలేసి నేను భూములు తీసుకుంటా రైతులు ఏంత? వాళ్లు కూర్చొని ఏం చేస్తారు అని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అంటే కుదరదు. ఆయన తాత వచ్చినా రైతుల భూములు లాక్కొని ప్రాజెక్ట్ కట్టలేరన్నారు. లగచర్లలో భూములు తీసుకుంటే రేవంత్ రెడ్డికే లాగులు తడిచేటట్లు చేశారు అక్కడి రైతులు. అలాగే రైతుల తరపున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.

# ముంబై ఎయిర్‌పోర్టులో 29 కిలోల బంగారం సీజ్

## కెన్యా నుంచి వస్తున్న మహిళల నుంచి స్వాధీనం

ముంబై, అక్షరకలం ప్రతినిధి

ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 29 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. దీని విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. కెన్యాలోని నైరోబీ నుంచి ఈ బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ముంబై విమానాశ్రయంలో భారీ ఎత్తున బంగారాన్ని అక్రమంగా తీసుకొస్తున్నారని డీఆర్ఐ అధికారులకు సమాచారం అందింది. దీంతో వెంటనే వారు అప్రమత్తమయ్యారు. ఆపరేషన్ ధహాబు పేరుతో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కెన్యాలోని నైరోబీ నుంచి వచ్చిన ప్రయాణికులను తనిఖీ చేయగా.. బంగారం బయటపడింది. కెన్యాకు చెందిన మహిళలు దుస్తులు, బ్యాగుల్లో సుమారు 29 కిలోల బంగారాన్ని దాచినట్లు గుర్తించారు. బంగారాన్ని సీజ్ చేసిన అధికారులు.. మొత్తం 26 మంది కెన్యా దేశస్థులను అరెస్ట్ చేశారు. విమానాశ్రయంలోని గ్రీన్ ఛానల్ దాటిన తర్వాత.. అధికారులను చూసి పారిపోతుండగా.. అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పట్టుకున్న బంగారం విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

## మీతో కలిసి పని చేయమని చెప్పిండు

## ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

## ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకరించిన కెసిఆర్

గజ్వేల్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.





# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

## ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో

## గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా

## కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు

## రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం

## జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది

## మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, , అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్‌ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్‌ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్‌ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్‌ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

## మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు

## వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే.

# నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

## నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన

## భారీగా బందోబస్తు ఏర్పాటు

ఇస్లామాబాద్, అక్షరకలం ప్రతినిధి

అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పుష్కర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

### రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సిఆర్ఎన్ అండ్ ఎండి, టిజిఆర్డిసి అధికారి మోహన్ నాయక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

గోదావరి పుష్కరాలు- 2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సిఆర్ఎన్ అండ్ ఎండి టిజిఆర్డిసి అధికారి మోహన్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య లతో కలిసి దేవాదాయ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో పుష్కర ఏర్పాట్లకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సిఆర్ఎన్ అండ్ ఎండి టిజిఆర్డిసి అధికారి మాట్లాడుతూ, పుష్కర ఏర్పాట్లలో భాగంగా ప్రజా ప్రయోజనకరమైన సౌకర్యాలు మాత్రమే కల్పించాలని, దేవాదాయ శాఖ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతంలో ఏర్పాటు చేసే పుష్కర ఘాట్ల వద్ద గల ఆలయాల అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. టైర్ 1 పనులలో భాగంగా పుష్కర ఘాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సరైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పుష్కర ఘాట్లకు చేరుకునే రూట్ లో రహదారుల మరమ్మత్తు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద స్నానపు ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం మెట్ల ఏర్పాట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పారిశుధ్యం, ఫుట్ పాత్, లైటింగ్ ఏర్పాట్లకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద అవసరమైన లైటింగ్ కొరకు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల ఏర్పాటు కొరకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో గల గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ సంకటంగా మారిన విద్యుత్ తీగలు..

### ఇళ్లపై పొంచి ఉన్న పెను ప్రమాదం....

### పట్టించుకోని విద్యుత్ అధికారులు...



**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని 4వ వార్డు హాస్పటల్ వెనుక గేటు వద్ద ఉన్న ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం బారిన పడతాయో అని నివాసితులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఎస్పి , మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాల మధ్య సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయి. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో ఇళ్లకు అతి సమీపంలో, కొన్నిచోట్ల కేవలం మూడు నాలుగు అడుగుల ఎత్తులో విద్యుత్ తీగలు వెళుతున్నాయి. గాలి వాన వచ్చినప్పుడు తీగలు ఒకదానికొకటి తగిలి నిప్పు రవ్వలు వస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గోడలు తడిసినప్పుడు తేమ ద్వారా విద్యుత్ ప్రవాహం జరిగే అవకాశం ఉంటుందని, ఆడుకునే చిన్నపిల్లలు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని, గాలిపటాల దారాల వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ స్తంభాలకు తీగలకు నివాస గృహాలకు మధ్య దూరం ఉండే విధంగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, జరగకముందే అడ్డుకోవడం మిన్న అని స్థానికులు గుర్తు చేస్తున్నారు. తక్షణమే విద్యుత్ తీగలను నివాస ప్రాంతాలకు దూరంగా మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా హోమియోపతి వైద్య శాస్త్ర పితామహుడు డా సి ఎఫ్ శామ్యూల్ హానీమన్ జయంతి

**హోమియోపతి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంగీత**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" లో భాగంగా శుక్రవారం భువనగిరి జిల్లా ఆసుపత్రి వద్ద హోమియోపతి వైద్య శాస్త్ర పితామహుడు డాక్టర్ సి.ఎఫ్ శామ్యుల్ హానీమన్ 271 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మెగా హోమియోపతి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో యోగా ప్రాముఖ్యత ను వివరిస్తూ యోగా కార్యక్రమం నిర్వహించారు. వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా హోమియో ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంగీత మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ మరియు హోమియోపతి ఆధ్వర్యంలో హోమియోపతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని అవుట్ పేషెంట్లు, భువనగిరి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాల భారతి, డాక్టర్ సద్గుణ, డాక్టర్ కవిత, డాక్టర్ విజయలక్ష్మి , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రోజీమేరీ, భువనగిరి సామాజిక కార్యకర్తలు డాక్టర్ బర్రె ప్రమీల, సద్ది (వివేరా ) వెంకట్ రెడ్డి, జంపాల అంజయ్య, మాటూరి బాలేశ్వర్, కొడారి వెంకటేష్, యోగా మాస్టర్, హోమియోపతి వైద్య సిబ్బంది, హోమియోపతి పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**





ప్రజా సంక్షేమంలో భాగంగా నిరుపేదల కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని భీమిని మండలం రాంపూర్ గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులలో ఉపాధి కూలీల సంఖ్య పెంపొందించాలని, ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. కూలీలతో మాట్లాడుతూ, అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి గ్యాస్, విద్యుత్ రాయితీ, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని రోడ్డులో అవసరమైన చోట 2 కల్వర్టుల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. మల్లిడి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తదనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించి, విద్యార్థులకు మంచి ఆహారాన్ని ఇవ్వాలని, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహార భోజనం, పాలు అందించాలని తెలిపారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. తదనంతరం భీమిని గ్రామపంచాయతీ సందర్శించి గ్రామంలోని అభివృద్ధి పనులను పరిశీలించారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రాంపూర్, ఇతర గ్రామాలకు సంబంధించి కొంతమంది భూ సమస్యలపై చేసిన ఫిర్యాదులు, రికార్డులు పరిశీలించి అట్టి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి గంగామోహన్, మండల పంచాయతీ అధికారి మహేష్, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, ఎపిఓ సత్యప్రసాద్, ఈసీ రాజేంద్రప్రసాద్, మల్లిడి గ్రామ సర్పంచ్ కర్ణ మమత, బిట్టురుపల్లి గ్రామ సర్పంచ్ పి దశరథ్, భీమిని గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ భార్గవ్, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## నియామకాల్లో వివక్షను సహించబోం

**--- మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ హెచ్చరిక**

**అక్షరకలం నల్గొండ**

న్యాయశాఖతో పాటు ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో జరిగే న్యాయవాదుల నియామకాల్లో మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ?శుక్రవారం సాయంత్రం నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిగ న్యాయవాదుల కీలక సమావేశం జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "బంధువుల జాడ" పేరుతో చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ హైకోర్టు మాజీ గవర్నమెంట్ ప్లీడర్ కొమ్ము ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని న్యాయశాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు, బ్యాంకుల్లో నియమించే జీపి, ఎజిపి, ఎపిపి స్టాండింగ్ కౌన్సిల్స్, ప్యానెల్ అడ్వకేట్స్ పోస్టుల్లో మాదిగ న్యాయవాదులకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలి. నియామకాల్లో జరుగుతున్న వివక్షను ఇకపై సహించేది లేదని, ప్రతిభ ఉన్న మాదిగ న్యాయవాదులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను



సానుకూలంగా పరిగణించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. ?ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ లాయర్ మల్లన్న, కార్యదర్శి దోమలపల్లి శివకాంత్, జిల్లా అధ్యక్షులు ఏర్పుల కామేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి దర్శనం నరసింహ, రాష్ట్ర ట్రెజరర్ బర్రె సైదులు, జిల్లా నాయకులు కట్టెల శివకుమార్, బరిగల నాగేష్, తిరిగి నరేష్ ప్రతాప్, సంకటి యాదగిరి, వలిగొండ కార్తీక్, నవీన్, దున్న లింగస్వామి, కొత్తపల్లి నగేష్, మామిడి వెంకటేశ్వర్లు, సురేందర్, పందుల సైదులు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## రైతన్న కోసం.. రైతు ముందడుగు

### ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రహదారి సమస్యకు పరిష్కారం

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న చిన్నకాపర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నెలకొన్న రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో, స్థానిక సర్పంచ్ మరియు ఒక రైతు చొరవతో ఈ సమస్య కొలిక్కి వచ్చింది. కొనుగోలు కేంద్రం పక్కనే భూమి కలిగిన రైతు ముక్కామల్ల యాదయ్య లారీలు మరియు ట్రాక్టర్ల రాకపోకలకు వీలుగా తన భూమి గుండా దారి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు రహదారి విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న తాటి చెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు. పర్యవేక్షణ: సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ మరియు రైతు యాదయ్య స్వయంగా దగ్గరుండి పనులను పూర్తి చేయించారు. ఈ పనులతో ధాన్యం కొనుగోలు కేంద్రానికి రాకపోకలు సులభం అయ్యాయి ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్, ప్రజాప్రతినిధులు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఆంధ్ర నుండి మిర్యాలగూడకు భారీగా ధాన్యం


**అక్రమ రవాణా అడ్డుకున్న పోలీసులు**

**స్థానిక నాయకుడు చొరవతో భారీగా ధాన్యం రాక**




మిర్యాలగూడ ఏప్రిల్ 10 అక్షర కలం

ఆసియా ఖండంలోనే అతిపెద్ద రైస్ ఇండస్ట్రీ అయినటువంటి మిర్యాలగూడకు ఆంధ్ర నుండి వరి ధాన్యం భారీగా రావడంతో మిర్యాలగూడ మండల పరిధిలోని ఆలగడప టోల్ ప్లాజా వద్ద మిర్యాలగూడకు వచ్చే వరి ధాన్యాన్ని అరికట్టడానికి రూరల్ పోలీస్ రెవెన్యూ సివిల్ సప్లై అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అసలే సీజన్ కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గం సాగర్ నుండి రైతులు మిర్యాలగూడకు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం వస్తుండడంతో ఇదే అతను చూసుకొని ఆంధ్రా నుండి భారీగా వరి ధాన్యం లారీలు రావడంతో ఆలగడప టోల్ ప్లాజా వద్ద తెలంగాణకు సంబంధించిన అధికారులు తెలంగాణలో అనుమతి నిరాకరించడంతో అవి తెలంగాణ ప్రాంతానికి చెందినయ లేదా ఆంధ్ర ప్రాంతానికి చెందిన లారీల కోణంలో అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆంధ్ర ఇతర రాష్ట్రాలలో ధాన్యం కొనుగోలు చేసి తెలంగాణలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్న మిర్యాలగూడ ప్రాంతంలో విక్రయించడానికి దళారులు ప్రయత్నిస్తున్నట్టంతో అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
WANAPARTHY DISTRICT GAZETTE
PUBLISHED BY AUTHORITY
File No: C/1122/2025 Dated: 01-04-2026
Rehabilitation and Resettlement Act, 2013
for public purpose namely MGKLIS Karne Thanda Lift Irrigation Scheme Pressure Main and Lathupally canal (additional land)

## చిత్తడి నేలగా గుర్తించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్ రావుపేట గ్రామంలో గల చెరువును చిత్తడి నేలగా ప్రకటించేందుకు రాష్ట్రస్థాయిలో జరగనున్న సమావేశానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య లతో కలిసి రెవెన్యూ, మత్స్య, నీటిపారుదల, వ్యవసాయ, పర్యటక శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వెంకట్ రావుపేట గ్రామంలోని చెరువు 132 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉందని, ఈ చెరువు వలస పక్షులకు ప్రపంచ ప్రసిద్ధి పొందిందని తెలిపారు. వలస పక్షులు ఈ ప్రాంతానికి వచ్చి నివాసాలు ఏర్పరచుకుని ఉండడం వలన గుర్తింపు పొందిందని, వలస పక్షులతో పాటు స్థానిక పక్షులకు ఒక సురక్షిత ఆవాస ప్రాంతాన్ని ఏర్పరిచేందుకు ఈ చెరువును చిత్తడి నేలగా ప్రకటించడానికి గ్రామస్తులు, నీటిపారుదల, రెవెన్యూ, మత్స్య, పర్యాటక శాఖల అధికారులకు ఎలాంటి అభ్యంతరం లేదని, చిత్తడి నేలగా ప్రకటించేందుకు తాము అంగీకరిస్తున్నామని తెలియజేశారని వివరించారు. చిత్తడి నేలగా ప్రకటించినట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయబడతాయని, తద్వారా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే సమావేశానికి ముందే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఒక యుద్ధం.. అనేక చేదు అనుభవాలు !

**ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మ్యూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మ్యూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷- నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు.**

అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మ్యూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన



ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మ్యూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగింది.. ఆ దారి గుండా ఏగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

# రాష్ట్రంలో నూతన పద్ధతుల్లో కుంకుమపువ్వు సాగుపై పరిశోధనలకు ప్రయోగశాల ప్రారంభం: తెలంగాణ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ బీ.ఉదయభాస్కర్

హైదరాబాద్ అక్షర కలం

ఆధునిక సాంకేతిక పద్ధతులు, ఆవిష్కరణల అనువర్తనాలతో భవిష్యత్తులో వ్యవసాయ, ఉద్యాన అనుబంధ రంగాల్లో గణనీయమైన మెరుగుదల సాధ్యమవుతుందని తెలంగాణ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ బి. ఉదయభాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి కుంకుమపువ్వు సాగుపై రాష్ట్రంలో ఆధునిక పద్ధతుల్లో సమగ్ర పరిశోధన లు






చేపట్టేందుకు గాను వనపర్తి జిల్లాలోని మొజెర్లలో గల ఉద్యాన కళాశాలలో ఏరోపోనిక్ కుంకుమ పువ్వు ప్రయోగశాల ను ఆయన ప్రారంభించారు. ఏరోపోనిక్ పద్ధతిలో కృత్రిమ నియంత్రిత వాతావరణంలో కుంకుమపువ్వు సాగు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ప్రయోగాత్మక ఫలితాలు ఇచ్చిందని, దీంతో భవిష్యత్తులో పురుగు, తెగులు మందుల అవశేషాలు లేని అత్యంత నాణ్యమైన కుంకుమపువ్వు అధిక దిగుబడి సాధ్యమని ఆయన అన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మొజర్ల గ్రామంలోని ఉద్యాన కళాశాలలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఏరోపోనిక్ పద్ధతిలో తెలంగాణలో కుంకుమపువ్వు సాగుపై ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసిందని, అందులో ప్రత్యేకించి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడకానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్, సెన్సార్ ఆధారిత సాగు, ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు వంటి ఆవిష్కరణలు అంకుర పరిశ్రమల స్థాపనకు అత్యంత దోహదం చేస్తాయని పేర్కొన్నారు. నూతన పరిజ్ఞానంతో సాగులో రైతుల ఆదాయాలు పెంచేందుకు ఉన్న మార్గాలు, పద్ధతులు అన్నిటికీ నాబార్డ్ ప్రోత్సహిస్తుందన్నారు. ఉష్ణోగ్రత, కృత్రిమ సూర్య రష్మీ,, గాల్లో తేమ, అన్నిటిని నియంత్రిస్తూ నాణ్యమైన కుంకుమ పువ్వు ఎక్కువ దిగుబడి తీసుకోవడానికి నాబార్డ్ ఆర్థిక సాయంతో వర్సిటీ కొనసాగించిన ప్రయోగాలు బాగున్నాయన్నారు. త్వరలో పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తర్వాత ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు యూనిట్ కాస్టు సిద్ధం చేస్తామని తెలిపారు. నైపుణ్యం పెంచుకుంటే విద్యార్థి ఆధారిత అంకుర పరిశ్రమలు, ఎంటర్ప్రెన్యూర్షిప్ కు భవిష్యత్తులో అత్యంత ఆదరణ ఉంటుందని తెలిపారు. మంచి మార్కెట్ డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్ల తోటల వైపు రైతులు ఆసక్తి చూపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి కొత్త టెక్నాలజీలకు మంచి ప్రాధాన్యత, అవకాశాలు ఎక్కువైననే తెలిపారు. ఆధునిక సాంకేతిక అంశాలు పై పరిశోధన చేపట్టి రైతులకు ఎప్పటికప్పుడు అందజేస్తామని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి రాజి రెడ్డి డాక్టర్ అన్నారు. శాస్త్రీయ టెక్నాలజీ ఆధారిత సాగు రైతులు



ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కుంకుమపువ్వు ప్రాజెక్టు పరిశోధకులు ప్రొఫెసర్ పెడిగం సైదయ్య, వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా, ఉద్యాన అధికారి విజయభాస్కర్ రెడ్డి, అసోసియేట్ డీన్ డాక్టర్ వీణ జోషి, డాక్టర్ షహనాజ్, నాబార్డ్ అధికారులు షణ్ముఖ చారి, మనోహర్ రెడ్డి, ప్రొఫెసర్లు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక నుంచి వచ్చిన అభ్యర్థులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తక ఆవిష్కరణ

## ముఖ్య అతిథి ధనసరి అనసూయ (సీతక్క)

అక్షర కలం / భద్రాచలం

ఆదివాసి గిరిజన తెగల జీవన విధానం, మన పూర్వీకులు మనకు ఇచ్చినఆస్తిఅస్తిత్వంసాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మనం తినే ఆహారపు అలవాట్లు మర్చిపోకుండా రాబోయే తరానికి అందించే మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటే దేశానికి మూలం ఆదివాసులం అనే నినాదానికి సార్ధకత ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

శుక్రవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తక ఆవిష్కరణకు వచ్చిన ఆమెకు గిరిజన సంప్రదాయ ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు. చిన్నారుల సాంప్రదాయ నృత్యం మరియు శాసనసభ్యులు, అధికారులు అందరితో కలిసి గిరిజన సాంప్రదాయ నృత్యం చేశారు. అనంతరం మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ దేశానికి మూలవాసులు ఆదివాసులమని, రేల పాట, డోలి సౌండ్ ఆదివాసుల ఐకమత్యానికి నిదర్శనం అని అన్నారు. కొండకోనల్లో నివసించే ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలుగా నిలిచిన కులదేవతల యొక్క విశ్వాసాలు తెగ యొక్క చరిత్ర సామాజిక వ్యవస్థ నైతిక విలువలను ప్రతిబింబిస్తాయి అని అన్నారు. రేపటి తరానికి తెలిసే విధంగా కోయ తెగలో వివిధ పూజా విధానాలు కులదేవతల ఆవిర్భావ కథలు, ఇలవేల్పుల పండుగలు జరుపుకునే విధి విధానాలను మారుతున్న జీవనశైలిలో కనుమరుగవుతున్న ఆచారాలను లిఖిత రూపంలో తలపతులు మరియు ఆర్తిబిడ్డలు నెల రోజులపాటు శ్రమించి ఇలవేల్పుల చరిత్ర లిఖించడం చాలా గర్వకారణమనిఅందుకుసహకరించిన ఐటీడీఏ పీవో రాహుల్ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె అన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులు మనసుపెట్టి పనిచేసి ఆదివాసులకు మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు విద్యా వైద్యం మౌలిక వసతులపరంగా కృషి చేస్తే మిమ్మల్ని ఆదివాసులు దేవుళ్ళుగా భావిస్తారని అన్నారు. గిరిజన సంక్షేమానికి ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివాసుల సంక్షేమానికి ముఖ్యంగా విద్యా వైద్యం విద్యార్థుల పై చదువుకు కావలసినన్ని నిధులు మా ప్రభుత్వం ద్వారా విడుదల చేస్తున్నామని అందుకు విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని అన్నారు. పాత తరం ఆదివాసి గిరిజనులు అడవులలో దొరికే కందమూలాలు ప్రకృతి వ్యవసాయం చేసుకొని రాగులు సజ్జ జొన్నలు,మక్కలు పంటలు పండించుకొని చేలిమలలో నీరు తాగి వంద సంవత్సరాలు పైనే జీవించారని అటువంటి ఆహారం ఈ తరం ప్రజలకు ఒక ఔషధంలా పనిచేస్తుందని కాబట్టి ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఆహార నియమాలు మరవకుండా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, అలాగే ప్రతి ఇలవేల్పుకు వారి గ్రామంలో గుడులు కట్టించి దేవతలు ప్రతిష్టించుకొని ప్రతిరోజు పూజలు చేసుకోవాలని అందుకు కావలసిన నిధులు ప్రభుత్వానికి నివేదించి అందిస్తామని అలాగే కొండ రెడ్ల గిరిజనుల సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. గత పర్యటనల్లో భద్రాచలం వచ్చినప్పుడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం సందర్శించడం జరిగిందని మ్యూజియంలో పొందుపరిచిన అన్ని కళాఖండాలు చాలా బాగున్నాయని, పర్యాటక శాఖ దినోత్సవం తరుపున అనుకోకుండా హైదరాబాదులో ప్రత్యేకంగా ఒక సమావేశంలో




కలిసినప్పుడు మ్యూజియం గురించి వివరాలు తెలియజేయగానే మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూ ఢిల్లీ వారు కోటి రూపాయలు శాంక్షన్ చేశారని అన్నారు.అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ గోదావరి నది పరిహార ప్రాంతాలు మరియు కొండ కోనల్లో నివసించే గిరిజనులకు సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన వని, మనం పూజించే దేవతలు మరియు పెళ్లిళ్లు కట్టుబాట్లు పాత తరం గిరిజనులు ఆచరించేవారని కాలక్రమేన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగ అయ్యే పరిస్థితికి రావడంతో నేటితరం గిరిజన యువతి యువకులు పాతతరం సాంస్కృతి సాంప్రదాయాలు ఆచరించే విధంగా ఐటీడీఏ పీవో బి రాహుల్ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసి కోయ భాష మరియు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి ఒక్కరు ఆచరించేలా పాటుపడుతున్నారని అలాగే కోయ తెగకు సంబంధించిన ఇలవేల్పుల గోత్రాలు వారు పూజించే దేవతలు పూర్తి వివరాలు సేకరించి ఇలవేల్పుల చరిత్ర గ్రంధాన్ని రూపొందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆదివాసీల జీవన విధానాలు చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని అందుకు గిరిజన యువతి యువకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గిరిజన విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని,జెపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికల విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టపరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడంతో గిరిజన బాలబాలికల విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, అలాగే పదవ తరగతి పిల్లలకు పదో తరగతి అయిన తర్వాత ఏదో ఒక రంగంలో స్థిరపడి జీవనోపాధి పొందడానికి ప్రతి ఆశ్రమ పాఠశాల గురుకులాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో చాలావరకు ఫలితాలుఅనుకూలంగావచ్చాయని,గిరిజన విద్యను బలోపేతం చేయడంతో విద్యార్థులు వివిధ కాంపిటేటివ్ పరీక్షలకు ముప్పై పిల్లలు ఐఐటి సెలెక్ట్ అయిన వారికి లాప్టాప్ లు అందించడం జరిగిందని అలాగే పై చదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని, సూక్ష్మ చిన్నతరహాపరిశ్రమలునడుపుతున్న ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు మరియు ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు ఆర్గానిక్ పంటలు పండిస్తున్న గిరిజన రైతుల వ్యవసాయ ఉత్పత్తులు జిసిసి ఉత్పత్తులు మధ్య దళారుల పాలు కాకుండా వారికి ఆర్థికంగా చేయూత అందించడానికి భద్రగిరి మార్కును ఏర్పాటు చేయడంతో పది రోజులలోనే దాదాపు పది లక్షల వరకు వినియోగదారులు వివిధ నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఆదివాసి తెగల ఆచారవ్యవహారాలు కట్టుబాట్లు మరియు వారు పూజించే దేవతలు ఆదివాసి ఇలవేల్పుల చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి తలపతులు ఆర్తి బిడ్డలను బృందాలుగా ఏర్పాటు చేసి ఆంధ్ర తెలంగాణ గోదావరి తీర ప్రాంతాల్లో సుమారు నూట నలభై రెండు ఇలవేల్పులు వెలిసిన ప్రదేశాలను సందర్శించి ఆదివాసి పెద్దలను పూజారులను కలిసి ఏడు గట్టు గోత్రాలు.ఏడు వందల యాభై ఇంటిపేర్లతో ఉన్న ఇలవేల్పుల చరిత్రనుసేకరింపచేశామని,సేకరించిన ఈ సమాచారాన్ని పుస్తక రూపంలో రూపొందించడం జరిగిందని అన్నారు.అనంతరం ఆదివాసి జీవన విధానాలు కట్టుబాట్లు మరియు వారి ఇలవేల్పుల గోత్రనామాలు గిరిజన యువత యువకుల జీవన విధానాలు పాటించవలసిన విధి విధానాల గురించి అసిరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పాయం.వెంకటేశ్వర్లు,ఎస్పీ రోహిత్ రాజ్ తదితరులు గిరిజనులకు వివరించారు.అనంతరం ధనసరి సీతక్క శాసనసభ్యులు అధికారులు ఆదివాసి నాయకుల సమక్షంలో ఇలవేల్పుల చరిత్ర గ్రంథమును ఆవిష్కరించారు.ఇలవేల్పుల చరిత్ర సేకరణకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ఐటిడిఏ పిఓకు దనసరి సీతక్క మరియుశాసనసభ్యులుఅధికారులు గిరిజన పెద్దల సమక్షంలో ఆదివాసి వికాసరత్న బిరుదు ప్రధానము చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వచ్చిన అతిథులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేచందాలింగయ్య,సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ,ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్,సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్,ఏసీఎంవో రమేష్, సర్పంచ్ పూణేం కృష్ణ,రిటైర్డ్ ఏ సి ఎం ఓ రమణయ్య,వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసి పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం

## హామీ ఇచ్చి అమలు చేయని అధికారులు

## దళారిల చేతిలో నష్టపోతున్న రైతులు


అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి: మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పత్తి, మిర్చి పంట దెబ్బ తినడం వల్ల అత్యధికంగా రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీల చేతిలో ధర నష్టపోతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా కోపరేటివ్ సొసైటీ, స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత నెల 25 తేదీన సీపీఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రాధాన్యతను తాసిల్దార్ కు మెమోరండం సమర్పించినట్లు తెలిపారు. సోమవారం మండల ప్రజావాణి గ్రీవెన్స్ లో సైతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అర్జీ ఇచ్చినప్పటికీ నేటి వరకు కేంద్రా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. తక్షణం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట







## రాజస్థాన్ ఘన విజయం

ఐపీఎల్ 2026లో భాగంగా జరిగిన కీలక మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో ముంబయి ఇండియన్స్‌పై 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించినప్పటికీ, ఆటలో ఎక్కడా ఉత్కంఠ తగ్గలేదు. ముఖ్యంగా యువ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ చేసిన విధ్వంసకర బ్యాటింగ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. టాస్ గెలిచిన ముంబయి ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ మొదటి బంతి నుంచే దాడి మొదలుపెట్టింది. యశస్వి జైస్వాల్ అసలు ఆగేలా కనిపించలేదు. తొలి ఓవర్లోనే అతను బౌలర్లపై విరుచుకుపడుతూ బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీపక్ చాహర్ వేసిన మొదటి ఓవర్లోనే 22 పరుగులు రావడం మ్యాచ్ మూడ్‌ను మార్చేసింది. ఇంకోవైపు వైభవ్ సూర్యవంశీ కూడా అదే దూకుడును కొనసాగించాడు. ముఖ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అతను కొట్టిన భారీ సిక్సర్లు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాయి. మూడో ఓవర్లో ట్రెంట్ బౌల్ట్‌కూ శిక్ష తప్పలేదు. ఇలా కేవలం మూడు ఓవర్లలోనే రాజస్థాన్ 58 పరుగులు సాధించడం విశేషం. ఈ జోడి తొలి వికెట్‌కు ఐదు ఓవర్లలోనే 80 పరుగులు జోడించడం మ్యాచ్‌లో కీలక మలుపు. అయితే ఆరవ ఓవర్లో సూర్యవంశీ ఔటవడంతో రాజస్థాన్ వేగం కొంత తగ్గింది.


## ఢిల్లీ క్యాపిటల్స్‌ను వెంటాడుతున్న కష్టాలు

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ వరుస విజయాలతో ఊపు మీదున్నట్లు కనిపిస్తున్నా, జట్టు టాప్ ఆర్డర్ బ్యాటింగ్ మాత్రం దారుణంగా విఫలమవుతోంది. ముఖ్యంగా కొత్త ఓపెనింగ్ కాంబినేషన్ జట్టుకు ఆశించిన ఆరంభాలను ఇవ్వలేకపోతోంది. ఈ సమస్యను పరిష్కరించాలంటే అత్యంత అనుభవజ్ఞుడైన కెఎల్ రాహుల్ తన బ్యాటింగ్‌లో పాత దూకుడును ప్రదర్శించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్‌లో కెఎల్ రాహుల్‌ను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది. అయితే మొదటి రెండు మ్యాచ్‌లలో అతను 0 మరియు 1 పరుగులకే అవుట్ అయి నిరాశపరిచాడు. అతని భాగస్వామి పతుమ్ నిస్సాంక (1, 44) కూడా నిలకడగా రాణించలేకపోతున్నాడు. ఇక మూడో స్థానంలో వచ్చే నితీష్ రాణా (15, 0) తన స్థాయికి తగ్గట్టుగా ఆడటం లేదు. టాప్ త్రీ బ్యాటర్ల వైఫల్యం వల్ల మిడిల్ ఆర్డర్‌పై విపరీతమైన ఒత్తిడి పడుతోంది. సమీర్ రిజ్వీ వంటి యువ ఆటగాళ్ళు అద్భుత ప్రదర్శనతో జట్టును గెలిపిస్తున్నా, ప్రతిసారీ అది సాధ్యం కాకపోవచ్చు. కెఎల్ రాహుల్ తన కెరీర్‌లో 2020/21 సీజన్‌లో 670 పరుగులు చేసినా, 2025 సీజన్ అతనిలోని అసలైన దూకుడును పరిచయం చేసింది. ఆ సీజన్‌లో రాహుల్ 539 పరుగులతో పాటు 149.72 స్ట్రైక్ రేట్ నమోదు చేశాడు.

## డయాన్ ఫారెస్టర్ తుఫాన్ బ్యాటింగ్

ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ లో డయాన్ ఫారెస్టర్ అనే 25 ఏళ్ల ఎడమచేతి వాటం ఆల్ రౌండర్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. రావల్పిండి జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్లేయర్.. మైదానంలో దిగితే చాలు బౌండరీల మోత మోగిస్తున్నాడు. ముఖ్యంగా ఏడో వరుసలో బ్యాటింగ్ కు వచ్చి విధ్వంసం సృష్టించడం ఇతడి ప్రత్యేకత. మహ్మద్ రిజ్వాన్ సారథ్యంలోని జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న ఫారెస్టర్, కేవలం రెండు మ్యాచ్‌లలోనే 7 భారీ సిక్సర్లతో 68 పరుగులు సాధించి తన సత్తా చాటాడు. డెత్ ఓవర్లలో బౌలర్లపై విరుచుకుపడుతున్న తీరు చూసి పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు సైతం అవాక్కవుతున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన ఈ యువ ఆటగాడు ఈ ఏడాది న్యూజిలాండ్ తో జరిగిన టీ20 సిరీస్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. ఆ సిరీస్ లో 5 మ్యాచ్‌లలో 83 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, లీగ్ క్రికెట్ లో మాత్రం అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటివరకు తన టీ20 కెరీర్ లో 29 మ్యాచ్‌లు ఆడిన ఫారెస్టర్, 141.18 స్ట్రైక్ రేట్ తో 617 పరుగులు చేశాడు. ఇందులో 31 సిక్సర్లు ఉండటం గమనార్హం. కేవలం బ్యాటింగ్ లోనే కాకుండా బౌలింగ్ లోనూ జట్టుకు ఆసరాగా నిలవగల సామర్థ్యం ఇతడికి ఉంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



## డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి

### సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్

కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.



## హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# ఐకేపీ కేంద్రాల్లో ధనాధన్ కొనుగోళ్లు..

## రేవంతన్న మార్క్ పాలనతో రైతు ఇంట వెలుగులు

## బోనస్‌తో అన్నదాతకు 'ఆసరా'.. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

## పీఏ పల్లి మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**అక్షరకలం దేవరకొండ**



రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్నదాతల ఇంట వెలుగులు నిండుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం పీఏ పల్లి మండలంలోని అంగడిపేట ఎ రోడ్డు వద్ద మరియు మండల కేంద్రంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజకూ గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యానికి బోనస్ అందిస్తూ ప్రభుత్వం రైతులకు 'ఆసరా'గా నిలుస్తోందన్నారు. రేవంతన్న పాలనలోనే రైతులకు నిజమైన 'భరోసా' దక్కుతోందని ఆయన కొనియాడారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దీనివల్ల నష్టాలు తగ్గి, రైతులకు గరిష్ట లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. పీఏ పల్లి మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు ధాన్యం సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తమ వద్దకే వచ్చి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐకేపీ సిబ్బంది మరియు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


# దేవరకొండ దశాబ్దాల కల సాకారం..

## మంత్రి పదవి రేసులో "బాలు నాయక్" !

**అక్షరకలం దేవరకొండ**



నల్లగొండ జిల్లా రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకోబోతోంది. వెనుకబడిన ప్రాంతంగా పేరున్న దేవరకొండ నియోజకవర్గానికి ఈసారి రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత స్థానం దక్కబోతున్నట్లు తెలుస్తోంది. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి దాదాపు ఖరారైందన్న వార్త ఇప్పుడు గిరిజన పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తెచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బలమైన గిరిజన నేతగా ఎదిగిన బాలు నాయక్, ప్రజలతో మమేకమయ్యే నాయకుడిగా పేరు



తెచ్చుకున్నారు. ఎస్టీ కోటాలో మంత్రి పదవి కోసం పలువురి పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ, బాలు నాయక్ విధేయత, నియోజకవర్గంలో ఆయనకున్న పట్టు, మరియు సామాజిక సమీకరణలు ఆయనకు ప్లస్ పాయింట్‌గా మారాయి. అదిష్టానం కూడా ఆయన వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

**నెరవేరనున్న నియోజకవర్గ ప్రజల కల....**

దేవరకొండ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇక్కడి నుంచి గెలిచిన వారికి మంత్రి పదవి దక్కడం అనేది ఒక తీరని కలగానే మిగిలిపోయింది. ఇప్పుడు బాలు నాయక్ రూపంలో ఆ కల సాకారం కాబోతుండటంతో స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఆనందంలో మునిగిపోయారు.

**అభివృద్ధిలో కొత్త శకం.!**

మంత్రి పదవి దక్కితే, దేవరకొండ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు, గిరిజన తండాల అభివృద్ధి మరియు నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. బాలు నాయక్ తనదైన శైలిలో జిల్లా రాజకీయాలను ప్రభావితం చేయగలరని, మంత్రిగా బాధ్యతలు చేపడితే నియోజకవర్గం రూపురేఖలు మారుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, గాంధీ భవన్ వర్గాల సమాచారం ప్రకారం బాలు నాయక్ పేరు జాబితాలో ముందు వరుసలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.

**ప్రజల ఆకాంక్ష.. మన బాలు నాయక్( మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న)**

బాలు నాయక్ కు మంత్రి పదవి దక్కడం అంటే అది కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం కాదు, యావత్ దేవరకొండ ప్రజల ఆకాంక్ష నెరవేరడమే. ఈ పదవితో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం.

# శ్రమిక శక్తికి గౌరవం

## మే 1న 'ఉత్తమ యాజమాన్య' 'శ్రమ శక్తి' అవార్డుల ప్రధానం

## ఈనెల 15 వరకు దరఖాస్తు గడువు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

కార్మికుల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధిలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపునిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1 సందర్భంగా నల్లగొండ ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రతిభావంతులకు ఉత్తమ మేనేజ్‌మెంట్, 'శ్రమ శక్తి' అవార్డులను అందజేయనున్నట్లు ఉప కార్మిక కమిషనర్ పి. అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**అవార్డుల వివరాలు...**

పరిశ్రమల రంగంలో అద్భుతమైన పనితీరు కనబరిచిన యాజమాన్యాలకు ఉత్తమ మేనేజ్‌మెంట్ అవార్డులు, అలాగే కార్మిక వర్గాల అభ్యున్నతికి, వారి సేవలకు గుర్తింపుగా కార్మిక సంఘాల నాయకులకు, కార్మికులకు శ్రమ శక్తి అవార్డులు ప్రధానం చేయనున్నారు.

**ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు...**

నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన వారు. అర్హులు. పారిశ్రామిక యాజమాన్యాలు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు. ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను ఏప్రిల్ 15, 2026 లోపు సమర్పించాలి. ఉప కార్మిక కమిషనర్ కార్యాలయం, ఎస్పిటి మార్కెట్ ఎదురుగా, న్యూ మున్సిపల్ కాంప్లెక్స్, నల్లగొండ. లేదా కార్యాలయానికి నేరుగా రాలేని వారు కు ఈమెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. సంబంధిత నామినేషన్ ఫారాలను నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నల్లగొండ ఉప కార్మిక కమిషనర్ కార్యాలయం. హైదరాబాద్‌లోని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం (టి. అంజయ్య కార్మిక సంక్షేమ భవన్, దేవి థియేటర్ వెనుక, ఆర్టీసీ క్రాస్ రోడ్స్). సాధారణ కార్యాలయ పని వేళల్లో మాత్రమే ఈ ఫారాలు అందుబాటులో ఉంటాయి. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప కార్మిక కమిషనర్ అరుణ తెలిపారు.

# ఆర్టిజన్లకు తక్షణమే ఏ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

## – విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు రమావత్ రవీంద్ర కుమార్ మద్దతు

## – 2026 వేతన సవరణను వెంటనే ప్రకటించాలని డిమాండ్

**అక్షరకలం దేవరకొండ**



విద్యుత్ శాఖలో అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు తక్షణమే అప్సెబ్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆర్టిజన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి, వారికి పూర్తి స్థాయి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిజన్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి న్యాయమైన కోరికలను తీర్చాలని కోరారు. ప్రధానంగా లిలి2026 వేతన సవరణ లిలిను తక్షణమే అమలులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. "అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం సాగుతోంది. ఉద్యోగుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఆర్టిజన్ ఉద్యోగుల పోరాటం న్యాయబద్ధమైనదని, వారికి రావాల్సిన హక్కులను సాధించుకునే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సహజ వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

## –జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## ఉచిత ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య శిబిరం ప్రారంభం

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని, హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన మరియు పోషకాహారం, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు. నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని , వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే గతంలో క్యాన్సర్, ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని, ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగా, జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి, వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని, డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్, తదితరులు, హాజరయ్యారు.







అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## బొడ్డుపల్లి యాదయ్య మృతి బాధాకరం



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ మండలం తాటికొల్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు . శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో యాదయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యాదయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పొట్ట మురళి,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ,తదితరులు ఉన్నారు.

## పన్ను బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించండి

మునిసిపల్ కమిషనర్ శరత్ చంద్ర



అక్షరకలం నల్గొండ

నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సుల రెన్యువల్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నగర అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను బలోపేతం చేయడమే లక్ష్యంగా మునిసిపల్ కమిషనర్ శరత్ చంద్ర ప్రజలకు, వ్యాపారులకు కీలక సూచనలు జారీ చేశారు. నగరంలోని వ్యాపార సంస్థలన్నీ తమ బాధ్యతలను సకాలంలో నిర్వర్తించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27) లైసెన్సులను తప్పనిసరిగా రీన్యువల్ చేసుకోవాలి. లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్టవిరుద్ధమని, అటువంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### ఆస్తి పన్నుపై 5శాతం రిబేట్...

ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ప్రభుత్వం ప్రకటించిన 5శాతం రిబేట్ అవకాశాన్ని వినియోగించుకొని, ఆస్తి యజమానులు తమ పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలి.మునిసిపల్ కార్యాలయానికి నేరుగా వచ్చి పన్నులు చెల్లిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నల్గొండ నగరంలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రతి పౌరుడు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. పౌరులు చెల్లించే పన్నులే నగర ప్రగతికి బాటలు వేస్తాయని, ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. వ్యాపారులు, ఆస్తి యజమానులు తమ బాధ్యతగా పన్నులు చెల్లించి నల్గొండ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## నల్గొండ సరిహద్దుల్లో రఘునందన్ 'స్పెషల్ ఆపరేషన్'

-- అక్రమ ధాన్యం రవాణాపై ఉక్కుపాదం

అక్షరకలం, నల్గొండ

నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని ఆలగడప చెక్ పోస్ట్ వద్ద పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ శుక్రవారం ఉదయం మెరుపు తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలోకి అక్రమంగా ధాన్యం రాకుండా పోలీసులతో కలిసి నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో అంతర్రాష్ట్ర లారీలను క్షుణ్ణంగా పరిశీలించారు. "వడ్లు ఎక్కడి నుండి వస్తున్నాయి? డాక్యుమెంట్లు ఏవి?" అంటూ డ్రైవర్లను నిలదీస్తూ, ధాన్యం మూలాలు, రైతు వివరాలు మరియు వెళ్లే మిల్లుల డేటాను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. పొరుగు జిల్లాల నుండి లేదా ఇతర రాష్ట్రాల నుండి దొంగచాటుగా ధాన్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ముమ్మర తనిఖీల ద్వారా అక్రమ ధాన్యం రవాణాతో పాటు ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాకు కూడా పూర్తిస్థాయిలో చెక్ పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో ఆర్. సైదులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నోస్ ల్యాబ్ బాధితులకు ప్రభుత్వం అండ

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్. భద్రతా లోపాలపై అధికారుల ఆరా



అక్షర కలం : చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం బొంగోనిచెర్వు సమీపంలోని నోస్ ల్యాబ్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదాన్ని ప్రభుత్వ విప్ వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కలిసి పరిశీలించారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు గాయపడగా, వారి ఆరోగ్య పరిస్థితిపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.ప్రమాదం జరిగిన రెండో బ్లాక్‌ను సందర్శించిన అధికారులు, సంఘటనకు గల కారణాలు, అమలులో ఉన్న భద్రతా చర్యలపై ప్లాంట్ ఇన్‌చార్జిని ప్రశ్నించారు. ఉద్యోగులకు భద్రత, బీమా సదుపాయాలు, కంపెనీ అనుమతులపై కూడా వివరాలు సేకరించారు.స్థానికులు ల్యాబ్ సామర్థ్యానికి మించి ఉత్పత్తి జరుగుతోందని, కొత్త భవనాలకు సరైన అనుమతులు లేవని






ఆరోపించారు. పరిసర ప్రాంత ప్రజలకు, ఉద్యోగులకు సరైన భద్రత లేకపోవడంపై ఆందోళనలు వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ నిర్లక్ష్యం తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వీరేశం స్పష్టం చేశారు. బాధితుల పక్షాన ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

## ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ సెంటర్ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, ఫుడ్ స్టోరేజ్ గోడౌన్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు, ఆర్ అండ్ బి భవనాలు తదితర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని భవనాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడంపై దృష్టి పెట్టాలని, హాస్టళ్లు, పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్‌లు, త్రాగునీటి సదుపాయాలు, ఆర్ఓ



ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు. చిన్న మరమ్మత్తులు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్కూల్ టాయిలెట్స్ ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పిల్లలకు రక్షణ ఉండేలా ప్రహరీగోడ నిర్మించాలని, అంగన్వాడి పాఠశాలల పనులు క్వాలిటీ గా ఉండాలని, ప్రభుత్వ భవనాల నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు సమృద్ధిగా అందించాలని, బోర్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే బాగు చేయించుకోవాలని, నీటి సరఫరా లో లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలిని,నీటి సరఫరా లో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు .ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తైతేనే ప్రజలకు పూర్తిస్థాయి ప్రయోజనం అందుతుందని, అందుకు అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి ఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీ రాజ్ యస్ ఈ రామచంద్రారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

## పోలేపల్లి 'మన ఊరు - మన గ్రంథాలయానికి' పుస్తకాల విరాళం

### 70కి పైగా పుస్తకాలను అందజేసిన సీనియర్ న్యాయవాది వరలక్ష్మి

అక్షరకలం దేవరకొండ

జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలే దిక్సూచులని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం శుభపరిణామమని సీనియర్ న్యాయవాది వరలక్ష్మి గారు అన్నారు. శుక్రవారం పోలేపల్లి గ్రామంలోని 'మన ఊరు - మన గ్రంథాలయాన్ని' కీ.శే. రామారావు (న్యాయవాది) సతీమణి వరలక్ష్మి, వారి కుమారుడు ఆశిష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి దాదాపు 70కి పైగా విలువైన పుస్తకాలను విరాళంగా అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, చిన్న గ్రామాల్లో కూడా గ్రంథాలయ వ్యవస్థను నిర్వర్తించడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయ వ్యవస్థాపకుడు నాగిళ్ల జున్నిద్దయ్య మాట్లాడుతూ.. ఈ లైబ్రరీలో విద్యార్థులకు ఉపయోగపడే పోటీ పరీక్షల పుస్తకాలతో పాటు, మేధావులకు, సామాన్య ప్రజలకు జ్ఞానాన్ని అందించే అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తమ గ్రంథాలయానికి పుస్తకాలను విరాళంగా అందజేసిన వరలక్ష్మి కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నర్లపల్లి హెచ్.ఎం పల్ల మధుసూదన్ రెడ్డి, ఎన్. వెంకటయ్య, ముత్యాలు, వెంకటయ్య, శేఖర్, విజయ్, కె. అనిల్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- గుడిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ.. క్వింటాల్‌కు ?500 బోనస్
- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులకు కీలక ఆదేశాలు



అక్షరకలం దేవరకొండ

విత్తనం నాటి పంట పండించడమే కాకుండా, ఆ పంటను విక్రయించి ఆర్థిక శక్తిగా ఎదగడంలో తెలంగాణ ఆడబిడ్డలు ఆదర్శంగా నిలుస్తున్నారని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామాలవారీగా మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, రైతులు దళారుల బారిన పడి మోసపోవద్దని సూచించారు. క్వింటాల్‌కు ?2,389 మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు అదనంగా ?500 బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని, తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రెండు నెలలు వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి వృధాను అరికట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో ప్రతి 40 మంది కూలీలకు ఒక మెట్ (మాటే ) ను నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లేని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. సెంటు భూమి లేకున్నా, తెల్ల రేషన్ కార్డు ఉంటే చాలు.. ఇంటి యజమాని ప్రమాదశాత్తు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు జూన్ 2 నుంచి ?5 లక్షల బీమా పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం మండలంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అండాలు, తహసీల్దార్ దీవేనమధువాసిని, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణపవరం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రారంభించిన గ్రామ సర్పంచ్

దళాలని నమ్మి మోసపోవద్దు



అక్షర కలం కోదాడ

కోదాడ మండలంలోని గణపవరం గ్రామంలో శుక్రవారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ స్నేహ దుర్గయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఈ కేంద్రాలను సమర్ధవంతంగా ఉపయోగించు కోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వరవర రంగనాయక ఆలయ చైర్మన్ వరాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగ ప్రసాద్, కాసాని శ్రీనివాస గౌడ్, నిర్వాహకులు డి అనిత, జె రమాదేవి, లక్ష్మి, రమాదేవి, సుశీల, వెంకన్న, ఏఈఓ ఝాన్సీ, కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులు బాధ్యతగా పనిచేయాలి

వారి తోనే గ్రామ వికాసం

ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్



అక్షరకలం కోదాడ

గామాల్లో అభివృద్ధి పరుగులు తీయాలంటే వార్డు సభ్యులు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోదాడ ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని ద్వారకుంట, నల్లబండగూడెం, అడ్లూరు, గుడిబండ, కాపుగల్లు, గణపవరం, తొగర్రాయి గ్రామాల వార్డు మెంబర్లకు అల్వాలపురం రైతు వేదికలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన పంచాయతీరాజ్ చట్టంపై ప్రతి ప్రతినిధికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల కల్పనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో పంచాయతీ అధికారులు వార్డు సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పి ఓ పార్థసారథి, ఎంపీ ఓ రాంబాబు, కోలా వెంకటనారాయణ, పొనుగోటి అక్షయ తేజ, రణబోతు మల్లారెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లకు అధికారికంగా శ్రీ సీతారామచంద్రస్వామి కాలనీ అని నామకరణం చేయాలి -- కొండ హరీష్ గౌడ్

అక్షరకలం హుజూర్ నగర్

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి పేరును అధికారికంగా ప్రకటించాలని గృహ నిర్మాణ శాఖ డీఈఈ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల భూములు శ్రీరాములు వారి భూములని అవి దేవాదాయ శాఖ నుంచి ఆరోజు ప్రభుత్వం వారు తీసుకున్నారని, అదేవిధంగా ఆ ప్రాంతం మొత్తం కూడా ఎప్పటినుంచో శ్రీరాములు వారి పేరు మీద విరాజిల్లుతుందని ప్రజలందరూ కూడా వాడుకలో అదే పేరుతో పిలుస్తున్నారని కాబట్టి ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఆ కాలనీకి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పేరును అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇది పట్టణంలో ఉన్న ప్రజలందరి కోరిక అని తెలియజేశారు. సహజంగా ప్రభుత్వానికి ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు ఏదైనా కట్టడాలకు భూమిని ఇచ్చినట్లయితే అక్కడ నిర్మించిన కట్టడాలకు వారి పేరు పెట్టడం అనేది ఆనవాయితీగా వస్తుంది. కాబట్టి మానవత్వంగా ఆలోచించైనా దేవుడి భూములు తీసుకున్నారు కాబట్టి దేవుడి పేరు పెట్టాలని కోరారు. ఒకవేళ ఈ పేరు కాకుండా వేరే ఏదైనా పేరు పెట్టాలని కనుక ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ఆలోచించినట్లయితే స్థానిక ప్రజలందరితో కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్ మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐక్య పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం ---పల్లె వెంకటరెడ్డి



అక్షరకలం హుజూర్ నగర్

హుజూర్ నగర్ లో సబ్ స్టేషన్ వద్ద గత మూడు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి శుక్రవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సంఘాల వారు తమ హక్కులకై ఐక్యంగా చేస్తున్న ఈపోరాటం తప్పకుండా ఫలిస్తుందన్నారు. గతంలో సబ్ స్టేషన్ ఆపరేటర్స్ గా పనిచేస్తున్న వారిని గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3, గ్రేడ్ 4 లు గా విభజించి తేడాలతో వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం వీరితో వెట్టి చేయించుకుంటుందన్నారు. అందరూ ఒకే రకంగా పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగికి ఇస్తున్న వేతనం,సౌకర్యాలు ఆర్టిజన్ వర్కర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న ఆర్టిజన్ వర్కర్స్ కు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల హక్కుల పరిష్కారం అయ్యేంతవరకు తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,రైస్ మిల్ అధ్యక్షులు ఇంటి తిరపయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కొండ నకులుడు,డివిజన్ చైర్మన్ ఎం. నరసింహారావు,కన్వీనర్ మల్లయ్య, రామచంద్రయ్య, విజయ్, పంగా వీరభద్రం,ప్రభాకర్, డివిజన్ పరిధిలోని ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్ గా పల్లగొర్ల మోదీరాందేవ్

యాదాద్రి భువనగిరి అక్షర కలం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా నల్లగొండ జిల్లాకు చెందిన పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పల్లగొర్ల రాందేవ్ బాబా మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని జయంతి ఉత్సవాల కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన సేవలను గుర్తించి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, మహాత్మా పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ వి.హెచ్ హనుమంతరావుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 11న రవీంద్ర భారతిలో, జిల్లా కేంద్రాల్లో మండల మరియు గ్రామాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాలానుగుణంగా ప్రజా సేవలు చేయడం ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యతగా తిసుకోవాలి:

చైతన్య పూరి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ :

హైదరాబాద్ : ఏప్రిల్ 10, ( అక్షర కలం న్యూస్ ):

కాలానుగుణంగా ప్రజలకు సేవలు చేయడం ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యతగా తిసుకోవాలని చైతన్య పూరి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేశ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు చైతన్య పూరి డివిజన్ లోని బాబు కాంప్లేక్స్ చౌరస్తాలో మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చే చలి వేంద్రాన్ని తోట మహేశ్ స్వతాగా ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట మహేశ్ మాట్లాడుతూ, ఆకలితో, దాహంతో ఉన్నవారికి సేవలు చేయడం మానవ ధర్మం అని అన్నారు. నీటితో పాటు ఆయన



మజ్జిగ ప్యాకెట్లు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్, రమేష్, రాజు, సాయి, మల్లేశ్, శ్రీను, పి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నల ఆత్మగౌరవాన్ని నిలబెడతాం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

గట్టుప్పల్‌లో చేనేత రుణమాఫీ, బీమా చెక్కుల పంపిణీ

అక్షరకలం చౌటుప్పల్

నాగరిక ప్రపంచంలో ప్రజలకు వస్త్రాలను అందించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ముమ్మాటికీ నేతన్నలదేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.





గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత రుణమాఫీ, నేతన్న బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు భారీగా ఆర్థిక సాయం అందజేశారు. 7 కుటుంబాలకు రూ. 35 లక్షల విలువైన చెక్కులు (ఒక్కొక్కరికి 5 లక్షలు). 141 మంది నేతన్నలకు రూ. 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల కష్టాలను దగ్గర నుండి చూశాను. టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు రావడంతో చేనేత వృత్తిపై ఆధారపడిన వారి జీవితాలు చితికిపోయాయి. బట్టలు నేసే నేతన్న పేదరికంలో ఉంటే, అవి అమ్ముకునే మధ్యవర్తులు మాత్రం బాగుపడుతున్నారు.

### ముఖ్యమంత్రి వద్దకు ప్రతినిధి బృందం...

నేతన్నల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసి, ఒక నివేదికతో నేరుగా ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ నేతన్నలకు అండగా ఉంటుందని, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు తాను వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు.

### మండల అభివృద్ధిపై స్పష్టత...

గట్టుప్పల్ మండల ఏర్పాటు తన రాజీనామా ఫలితమేనని గుర్తు చేస్తూ, ఈ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ సర్పంచ్ రామని జగన్నాథం, పుట్టపాక సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ, వెల్మకన్నె సర్పంచ్ రావుల స్వప్న రమేష్, తెరట్పల్లి సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**బిఎస్పి సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు కొండ పలకల సంపత్**



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 10:**

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని బిఎస్పీ నాయకులు కోరారు. ఎండలు ఎక్కువ వున్న తరుణంలో ఏ గ్రామలలో కూలీలకు మంచినీటి సౌకర్యాలు లేవని ఈ సందర్భంగా వారు తెలిపారు. మంచినీటి సౌకర్యం మరియు ప్రమాద ఏమైనా జరుగుతే తక్షణమే అక్కడే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. బిఎస్పి సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు కొండ పలకల సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రోమాల బాబు,సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ పంగ బాబు,అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ముంద్రాతి లింగం,పట్టణ అధ్యక్షుడు గోపాల ప్రసాద్ మరియు స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సిద్దిపేటలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**క్రీడాస్ఫూర్తి, అంబేద్కర్ ఆశయాల ప్రచారం**

**-- సిద్దిపేటలో వినూత్న కార్యక్రమం**



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 10:**



సిద్దిపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 10వ తేదీ నుంచి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మినీ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్‌ను సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బొమ్మల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జట్లు పాల్గొని పోటీలు సాగించనున్నాయి. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమం కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మరియు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సూచనల మేరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, ఖలీముద్దీన్, కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, రాజిరెడ్డి,రాజ బహుదూర్ రెడ్డి, చాంద్,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,చిన్న కోడూరు ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్,ఏరాబోలు రాజిరెడ్డి రాకేష్,అనిల్,బొమ్మల విజయ్, సందీప్, భార్గవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంతో పాటు అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేయడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

# భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కీళ్ల నొప్పులు, మధుమేహం, రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములై, జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**- జూన్ 2 నుంచి రేషన్ కార్డుదారులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా**

**- పీఏ పల్లి మండలంలో అభివృద్ధి పనులపై సమీక్ష.. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**అక్షరకలం దేవరకొండ**





రాష్ట్ర అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం పీఏ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామాలవారీగా మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కీలక ప్రకటనలు చేశారు. జూన్ 02వ తేదీ నుండి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఇంటి యజమానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనుందని వెల్లడించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 2.65 కోట్ల ప్రయాణాలు పూర్తి చేశారని, దీనివల్ల సుమారు రూ. 10,000 కోట్ల ఆర్థిక భారం తగ్గి కుటుంబాలకు పొదుపుగా మారిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అంగడిపేట గ్రామ స్టేజ్ వద్ద 100 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని 25 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00,116 చొప్పున కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని సమీక్షిస్తూ, నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో ఉన్న బడ్జెట్‌ను కేవలం అత్యవసర పనులకు మాత్రమే వినియోగించాలని కార్యదర్శులకు, సర్పంచులకు స్పష్టం చేశారు. జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహించే "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" ద్వారా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ జయశ్రీ, వివిధ విభాగాల అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల గోడు పట్టదా రేవంత్ రెడ్డి

**పొద్దుతిరుగుడు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించేవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం**

**నేడు తూకం వేయకుండా ఇబ్బంది పెడుతుండ్రు**

**హమాలి కొరత చూపుతూ రోజుల తరబడి లారీల నుండి గోదాంలోకి ధాన్యం దించకుండా ఆపుతున్న అధికారులు**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం**



**దళారులతో చేతులు కలిపి తూకాలు ఆపినట్లుగా అనిపిస్తుందని అనుమానం**

**కాముని శ్రీనివాస్‌బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు**

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 10:**

కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ పండించిన పంట పొద్దు తిరుగుడు ను కొనుగోలు చేయకుండా రోజుల తరబడి రైతులను నిరీక్షణ చేయిస్తున్నాడని, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రోజు చిన్నకోడూరులోని పొద్దు తిరుగుడు మార్కెట్ కేంద్రాన్ని బి ఆర్ స్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కాముని ఉమేష్ చంద్ర గ్రామ శాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య, ఉపసర్పంచ్ కన్నారెడ్డి లతో కలిసి కాముని శ్రీనివాస్ పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని నమ్మి ఓటు వేసిన పాపానికి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని పొద్దు తిరుగుడు పంట తీసుకొచ్చి 20 రోజుల పైనే అయితుందని నేటి కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు జరుగుతలేదని, ప్రభుత్వం కావాలనే పొద్దుతిరుగుడు కొనుగోలు చేయడం లేదని, ఇదంతా చూస్తుంటే దళారి వ్యవస్థతో ప్రభుత్వం మరియు అధికారులు ఏమన్నా లోపాయికారి ఒప్పందం చేసుకున్నారా? అని అనుమానం వస్తుందని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి త్వరితగతిన ఏర్పాటు చేసి రైతులను ఇబ్బంది పెట్టకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత గత ప్రభుత్వ కేసీఆర్,హరీష్ రావులకు దక్కుతుందని అన్నారు. ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇవ్వకపోగా రైతు చనిపోతే రైతుభీమా డబ్బులు కూడా సరిగా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాముని శ్రీనివాస్ జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర,గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య,ఉపసర్పంచ్ కన్నా రెడ్డి,కొలను రఘు వర్మ,దేశిటి స్వామి,ఏదుళ్ళ రాజిరెడ్డి,చంద్రం, పంపరి సత్తయ్య, రైతులు కొత్త యాదగిరి, కొత్త బాలరాజ్, ఏయ్య రాజయ్య రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి, ఏప్రిల్ 10 అక్షర కలం ప్రతినిధి:**





ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పొన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, సిసి రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవికాలం అయినందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కి చెందిన బట్టు మహేందర్ కు అండగా ఉంటా

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు మహేందర్ మంగళవారం బ్రెయిన్ స్ట్రోక్ తో ఘట్కేసర్ లోని నీలిమ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని 22 వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ద్వారా తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం హాస్పటల్ కి వెళ్లి మహేందర్ ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ చైర్మన్ తో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, వైద్య ఖర్చులు తానే చూసుకుంటానని చెప్పి, వారి కుటుంబాన్ని కూడా అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వెంట 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, పిసిసి డెలిగేట్ తంగళ్లపల్లి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు సోమయ్య, షఫీక్ అహ్మద్, బేండే లాలరాజ్, ఈరపాక నర్సింహా, సయ్యద్ ముల్తానిష, బిక్షపతి, మనీష్ తదితరులు ఉన్నారు.

# నేడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పి సాహితీ**

యాదాద్రి భువనగిరి అక్షర కలం

సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద శనివారం నిర్వహిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పరాంకుశం సాహితీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బి.సి, యం.బి.సి, యస్.సి, యస్.టి, మరియు మైనారిటి కుల సంఘాల నాయకులు, వివిధ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు అనధికారులు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు హాజరై , మహాత్మా జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించాలని ఆమె కోరారు.

# ప్రపంచ హోమియో దినోత్సవ సందర్భంగా - భారీగా ఆరోగ్య శిబిరం విజయవంతం..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఖమ్మం మామిళ్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారీ ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 321 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అవసరమైన చికిత్స కోసం 15 మందిని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సేవలు అందించబడినవి. రక్త పరీక్షలు, చక్కెర పరీక్షలు నిర్వహించబడినవి. అలాగే ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టబడినవి. ఈ కార్యక్రమంలో సీనియర్ హోమియో వైద్యాధికారి డాక్టర్ పద్మావతి (ఖమ్మం), డాక్టర్ ఉపేందర్ (తల్లంపాడు), డాక్టర్ సుధాకర్ (ఖమ్మం), డాక్టర్ జ్యోతి (కూసుమంచి), డాక్టర్ నస్రీన్ (ముదిగొండ), డాక్టర్ ప్రవీణ్ (ఈర్లపూడి), డాక్టర్ వెంకటలోస్ (బాణిగండ్లపాడు) పాల్గొన్నారు. అలాగే మామిళ్లగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ కృష్ణ చైతన్య, సిబ్బంది అధికారి సంధ్య, సహాయక నర్సు రాజ్యలక్ష్మి





పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు కార్యక్రమాధికారి డాక్టర్ అరుణ మరియు హోమియో ప్రాంతీయ సంచాలకురాలు ప్రమీలా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ, హోమియోపతి వైద్య విధానాన్ని డాక్టర్ సామ్యూయెల్ హానెమన్ ఆవిష్కరించారని, ఇది "సదృశం సదృశంతోనే నయం అవుతుంది" అనే సూత్రంపై ఆధారపడిన వైద్య విధానం అని తెలిపారు. సహజ పదార్థాలతో తయారయ్యే ఈ మందులు శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి, తక్కువ దుష్ప్రభావాలతో సురక్షితమైన చికిత్సను అందిస్తాయని, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులపై మంచి ఫలితాలు ఇస్తాయని చెప్పారు. అలాగే ఈ వైద్యం చిన్నపిల్లలు, గర్భిణీలు మరియు వృద్ధులకు అనుకూలమై, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంతో పాటు హోమియోపతి వైద్యంపై అవగాహన పెంపొందించడంలో విజయవంతమైంది.

## గ్రామపంచాయతీ పాలకమండలి రాష్ట్ర బహుమతులు సాధించేందుకు కృషి చేయాలి.---- ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్.



అక్షర కలం / ఇల్లెందు.

మండలంలోని గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు తమ గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ కేంద్ర రాష్ట్ర బహుమతులను సాధించాలని ఇల్లెందు ఎంపీడీవో కేధన్ సింగ్ తెలిపారు. ఈనెల ఆరో తేదీ నుండి మొదట విడతగా ప్రారంభమైన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. శుక్రవారం సుదిమల్ల రైతు వేదిక లో మండలంలోని సిఎస్పి బస్తి, లచ్చగూడెం, చాల్ల సముద్రం, కొమరారం, బాలాజీ నగర్, బోయ తండా, బొజ్జయిగూడెం, ధనియాలపాడు, ఇందిరానగర్, కొమ్ముగూడెం గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పంచాయతీల అభివృద్ధికి కావలసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిధుల విషయంలో అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వం నుండి రావలసిన నిధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తమ గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరుస్తూ గ్రామపంచాయతీలను పట్టణస్థాయి మెరుగులను దిద్దేందుకు కృషి చేయాలని రాష్ట్ర, కేంద్ర బహుమతులను తమ గ్రామ పంచాయతీలు పొందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఆర్ డి ఓ చిరంజీవి, వివిధ పంచాయతీ సెక్రటరీలు టిఓటిలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ రజబ్ అలి వర్ధంతి సభ.----- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య.



అక్షర కలం / ఇల్లెందు.

భారత కమ్యూనిస్టు పార్టీ ఇల్లందు (సిపిఐ) పట్టణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆదర్శ కమ్యూనిస్టు, మాజీ శాసనసభ్యుడు అమరజీవి కామ్రేడ్ మహ్మద్ రజబ్ ఆలి 30 వ వర్ధంతి సభ ఇల్లందు సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కె సారయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య రజబ్ఆలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో కె. సారయ్య మాట్లాడుతూ మహ్మద్ రజబ్ఆలి జనవరి 1-01-1920లొ ఉమ్మడి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని పాపటపల్లి గ్రామంలో జన్మించారని వారి విద్యాభ్యాసం వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో కొనసాగిందని వారు ప్రభుత్వ ఉపాధ్యాడుగా ఉట్కూర్ గ్రామంలో పనిచెసారని గుర్తు చేశారు. తదుపరి ఉపాధ్యా వృత్తిని వదిలేసుకొని హైదరాబాద్ నందు గల ప్రభుత్వ ప్రెస్ నందు తెలుగు, ఉర్దూ అనువాదకునిగా ఆయన పనిచెసారని అన్నారు. అయన రాజకీయ ప్రస్థానం ఖమ్మం జిల్లాలో వివిధ నియోజకవర్గాల నుండి 7 సార్లు శాసనసభ్యులుగా ఎన్నికైనారని, ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారని ఖమ్మం జిల్లాలో పార్టీ విస్తరణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని, బంజారాల అభ్యున్నతికి కోసం విశేషంగా కృషి చేసారని అందుకే అందరూ లంబాడోల్ల రాందాస్ అని పిలిచే వారని అన్నారు. ఇల్లందు ప్రాంతంలో అనేక సందర్భాల్లో స్థానిక సమస్యలు, సింగరేణి కార్మికుల సమస్యలపై స్పందించిన మహనీయులు రజబ్ఆలి అని కొనియాడారు. ప్రజల పక్షాన శాసనసభలో వినిపించిన గళం ఏప్రిల్10-04-1996 న విశ్రమించిందిని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, రేసు ఎల్లయ్య, పట్టణ కార్యదర్శి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ,అఫ్జల్, జంగంపల్లి మోజెస్, షేక్ వలి,ఈర్ల రవి, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పేదలకు గొప్ప వరం సీఎంఆర్ఎఫ్....

-కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్...

కొల్చారం, ఏప్రిల్ 10( అక్షర కలం):-

ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం అయిన ఖర్చులు తిరిగి పొందడానికి గొప్ప వరంగా సీఎంఆర్ఎఫ్ ఫండ్ నిలుస్తుందని ఈ సందర్భంగా కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన బ్యాగరి అశోక్ గత ఆరు నెలల క్రితం ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ గురై ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకొని తనకు రావాల్సిన దావకానకు అయిన ఖర్చులకోసం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి సహకారంతో మంజూరైన 60000 సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ గారి చేతుల మీదుగా లబ్ధిదారునికి వరిగుంత గ్రామపంచాయతీ ఆవరణలో పొదిగింతం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలోఅందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ గారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మీకు అత్యవసర సమయాల్లో ప్రైవేట్ దావకాలలో చికిత్స చేసుకున్నట్లయితే అట్టి బిల్లులు తీసుకువచ్చి ఇచ్చినట్లయితే మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ద్వారా మీకు అయిన దావఖాన ఖర్చుల మీకు ఇప్పించడానికి మేము ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశం అందరూ కూడా సద్వినియం చేసుకొని. అంతేకాకుండా గడిచిన రెండున్నర సంవత్సరాలలో మన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మన మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ద్వారా సుమారుగా కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పటివరకు ఇప్పించడం జరిగిందని ఈ మీడియా ద్వారా మండల ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ



కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విటల్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చినపల్లి శ్రీరాములు, వార్డు సభ్యులు బోద దాస్ గౌడ్, పరిగ రమేష్, పెంట్యా నాయక్, సీనియర్ నాయకులు మల్లేశం, శేఖర్, సత్యనారాయణ, రాజు, కిష్టాపూర్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రభాకర్, చిన్నారపు మల్లేశం, ఎల్లప్ప గారి సత్యనారాయణ, శ్రీహరి, జోపేట ఉపేందర్, తిమ్మయ్య గారి మొగులయ్య, తెలుపుగొండ కిష్టయ్య, గుడాల గంగులు, వడ్ల చంద్రం, కమ్మర్ శేఖర్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి.....

-అరైవ్ అలైవ్ వీక్' కార్యక్రమం విజయవంతం చేద్దాం....

- ఎస్పీ శ్రీనివాసరావు....

మెదక్ /కొల్చారం ఏప్రిల్ 10( అక్షర కలం):-

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 8--9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ టీచర్లు, వైద్యులు, ఆశా/అంగన్‌వాడీ సిబ్బంది, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులను సభ్యులుగా చేర్చి, కనీసం ముగ్గురు మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం నిర్వహించి, గుంతలు పూడ్చడం, ఓపెన్ వెల్స్ మూసివేయడం, పొదలు తొలగించడం వంటి చర్యలు చేపడతారు. అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్లను గుర్తించి జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లుపునరుద్ధరిస్తారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపడతారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, సురక్షిత రోడ్డు దాటే విధానంపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్కూల్ ప్రాంగణాల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు



చేసి హ్యూమన్ చైన్ కార్యక్రమాలు చేపడతారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపడతారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు తనిఖీ చేసి ఆటో రిక్షాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఓవర్లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. స్కూల్ బస్సుల భద్రత తనిఖీలు చేసి, స్కూల్ జోన్‌లలో జీబ్రా క్రాసింగ్‌లు, సూచికలు ఏర్పాటు చేస్తారు. "స్లో డౌన్ -- స్కూల్ జోన్" వంటి హెచ్చరికల ద్వారా విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. "స్పీడ్ తగ్గించు -- జీవితం కాపాడు", "జాగ్రత్తగా నడపు -- సురక్షితంగా చేరుకో" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా... అరైవ్ అలైవ్ వీక్ నిర్వహణ....

- రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా.....

- అరైవ్ అలైవ్ వీక్లో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....

- శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్.....



మెదక్ /కొల్చారం ఏప్రిల్ 10(అక్షర కలం):-

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమాలలో భాగంగా,అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా. అరైవ్ అలైవ్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరైవ్ -- అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామా కమిటి , రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ టీచర్లు, డాక్టర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో కనీసం ముగ్గురు మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్ల పక్కన గుంతలు,పాడుబడిన బావులు ఉంటే పూడ్చివేయించాలని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేగా జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. 16 తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటి పై అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణకు కృషి చేసిన వారిని గుర్తించి సన్మానించాలని సూచించారు. 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించే వారిని గుర్తిస్తూ, వారికి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 16న మండల స్థాయిలో నిర్వహించే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సభల్లోనూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రధాన కూడళ్ళలో మానవహారాలు జరపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా లో బ్లాక్ స్పార్ట్స్ గుర్తించి, సైన్ బోర్డ్స్, ఏర్పాటు పై పి పి టి ద్వారా వివరించారు. అలైవ్ అరైవ్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి రోడ్డు సేఫ్టీ పై అవగాహనా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఎక్కువగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ,రెవిన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రవాణా అన్ని శాఖల జిల్లా అధికారులు పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.




# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం.

## జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవర్చుకోవాలి.

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా రిపోర్టర్ , ఏప్రిల్,10)



యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకోవాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చుని పేర్కొన్నారు. సమయం దొరికినప్పుడల్లా తాను యోగా చేస్తానని తెలిపారు. తన సోదరి ద్వారా యోగా నేర్చుకున్నానని ఆయన చెప్పారు. కలెక్టర్, అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులుఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, బీజేపీ నేత నాగురావు నామాజీ, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగాతిన పూర్తి చేసుకోవాలి ;

– గ్రామ సర్పంచ్ నర్మదా రవి కుమార్ గౌడ్ ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,10)

మరికల్ మండల కేంద్రంలోని పసుపుల గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ల నిర్మాణాన్ని పరిశీలించి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్మద రవి కుమార్ గౌడ్, మరియు వార్డు మెంబర్లు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాచలం రవాణా శాఖ ఆర్టిఏ యూనిట్ కార్యాలయం మార్చబడినది సంఘం.వెంకట పుల్లయ్య,

అక్షర కలం / భద్రాచలం



భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో కూనవరం రోడ్డులో సేవలందించిన రవాణా శాఖ యూనిట్ కార్యాలయం (ఆర్టిఏ యూనిట్ ఆఫీస్) ను భద్రాచలం ఐటీడీఏ కాంప్లెక్స్ లో మీ జీవన బ్లాక్ మొదటి అంతస్తు (మొబైల్ కోర్టు పక్కన )లోనికి మార్చబడినది వాహన లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వివిధ వాహన సంబంధిత సేవల కోసం ప్రజలు ఇకపై కొత్త కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా సూచించబడింది ప్రజలు ఈ మార్పును గమనించి సహకరించాలని భద్రాచలం రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం.వెంకట్ పుల్లయ్య, ప్రకటనలో తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

అక్షర కలం / భద్రాచలం

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మరియు హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనిమన్ జన్మదిన సందర్భంగా ప్రపంచ యోగ దినోత్సవం భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ అవగాహనా శిబిరం మరియు ఆయుర్వేద,హోమియో మరియు యునానివైద్యశిబిరాలునిర్వహించారు. ఈ శిబిరంని అనేక మందిరోగులు సద్వినియోగపరుచుకున్నారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు



అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా,, తుకారం రాథోడ్,అదనపు జిల్లా అధికారి డా,, సైదులు,ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఒ డా,,రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వరరావు,డాక్టర్లు రాజేందర్, లావణ్య,ఉషారాణి,జయ,వెన్నెల, పూజ,రాజేష్,పారామెడికల్ సిబ్బంది,యోగ బోధకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,10)





కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వీసి సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ --ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎతైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా "కౌలు రైతు ధ్రువీకరణ పత్రం" ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై నా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాధ్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబంధిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఐకెపి 82, పిఎసిఎస్ 65, మెప్మా 5, ఎఫ్ పి ఓ ఏడు, ఎఎంసి ఒకటి మొత్తం 160 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 1800425000333/1967 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆరు చెక్ పోస్టులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఎస్.పి.లింగయ్య, డి.ఆర్.డి.ఏ.మొగ్లప్ప, అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, సైదులు, డి.సి.ఓ. ప్రసాద్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం

## ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సీఈవో

## 35 మంది పట్టాల ప్రదానం

## నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహుకరణ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..







కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10, 2026న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఒక లాంఛనప్రాయ విద్యా ఊరేగింపు (అకడమిక్ ప్రొసెషన్)తో ప్రారంభమై, సందర్భానికి తగ్గ గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించింది. ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ–20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో, ఆయన నూతన ఆవిష్కరణలు, సమగ్రత, దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజా విధానం, పరిపాలనకు అర్థవంతంగా దోహదపడాలని పట్టభద్రులైన విద్యార్థులను ప్రేరేపించారు. క్షేత్రస్థాయి పరిపాలన ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, భారతదేశ సమాఖ్య నిర్మాణంలో కీలకమైన రాష్ట్రాలు, జిల్లాలతో మమేకమవ్వాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. తయారీ రంగంలో వాటాను పెంచడం, వ్యాపార వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'జన విశ్వాస్' (ప్రజా విశ్వాసం)కు ప్రాధాన్యతనిస్తూ, ఎగుమతులను పెంచడానికి, భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగు పరచడానికి విశ్వాసాన్ని బలపేతం చేయడం, వ్యాపార పరిస్థితులను మెరుగుపరచడం చాలా కీలకమన్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని పేర్కొంటూ, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ప్రపంచ ప్రమాణాలతో భారతదేశ వ్యవసాయ, పారిశ్రామిక పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ, పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలని, స్టార్టప్ లకు మద్దతు ఇవ్వాలని, రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారతదేశ ఆశయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దార్శనికతను సాధించడంలో యువ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలలో వేగవంతమైన పురోగతిని ఆయన ఉదహరించారు. డిజిటల్ చెల్లింపులలో నాయకత్వం, కోడివ్–19 వ్యాక్సినేషన్ల వంటి భారీస్థాయి ప్రజా సేవల పంపిణీని కూడా ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి రంగాలలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వర్తమాన కాలాన్ని 'భారతదేశ దశాబ్దం'గా అభివర్ణిస్తూ, అమితాబ్ కాంత్ దేశానికి ఉన్న జనాభా పరమైన ఆధిక్యతను ఎత్తిచూపుతూ, పట్టభద్రులు ఆశావాదంతో, నూతన ఆవిష్కరణతో, దేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత, ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేయడంతో ఈ వేడుక లాంఛనంగా ప్రారంభమైంది. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో, పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ అమితాబ్ ను పరిచయం చేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు విద్యార్థి ప్రతినిధి సెహజానా కాంట్రాక్టర్ తో ప్రమాణ స్వీకారం ప్రతిని అందించి, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు, విద్యా నైపుణ్యాన్ని గుర్తించే మెరిట్ పతకాలను ప్రదానం చేశారు. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ లో మొదటి ర్యాంకు సాధించిన అభిజీత్ సుధీర్ రౌత్ కు అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన బంగారు పతకం ఇచ్చి సత్కరించారు. ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను సిమ్రాన్ కౌర్ డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. యనమంద్ర మల్లికార్జునరావు స్మారక బంగారు పతకాన్ని అభిజీత్ సుధీర్ రౌత్, అమల్ శుక్లాలకు సంయుక్తంగా ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా సంతకం కోసం డిగ్రీ రికార్డులను సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ స్నాతకోత్సవ ప్రసంగం చేయగా, కేఎస్ పీపీ అధ్యాపకురాలు డాక్టర్ వసుధా కడ్జు వందన సమర్పణ చేశారు. కేఎస్ పీపీ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ కూడా పాల్గొన్నారు. పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగంలో తమ వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించనున్న పట్టభద్రుల బృందానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

# పూల వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి.

సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి.నర్సారెడ్డి,

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలంపట్టణంలోపూలుఅమ్ముకుంటూజీవిస్తున్నవందకుటుంబాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి గ్యారెంటీ అవసరం లేకుండా రెండు లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని అదేవిధంగా ఫుట్పాతులపై పూల వ్యాపారం చేసుకుంటున్నవారికి రక్షణ కల్పించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బండారు చందర్రావు భవన్ నందు జరిగిన పూల వర్తక సంఘం జనరల్ బాడీ సమావేశంలో పూల వర్తక సంఘం గౌరవాధ్యక్షులుసిపిఎంజిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూపూలవ్యాపారంచ ేసుకునేవారు అది ఒక పచ్చి వ్యాపారం లాంటిదని ఏ రోజు పూలు ఆరోజు అమ్ముకోకపోతే వాళ్లకి తీవ్ర నష్టం వస్తుందనిఅన్నారు. పూలువాడిపోతాయని అవి నిలవఉండేవస్తువులు కావన విషయాన్ని ప్రభుత్వంగుర్తించి ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్టోరేజ్ ఏర్పాటు కల్పించాలని డిమాండ్ చేశారు. పూల వ్యాపారస్తులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు షూరిటీ లేని రుణ సదుపాయం కల్పించాలని కోరారు. అదేవిధంగాపూలదుకాణాలకు భద్రత కల్పించాలని అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని ఇందిరమ్మఇల్లుమంజూరు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలోయూనియన్అధ్యక్షులు, నాగేశ్వరరావు,కార్యదర్శి ఖలీల్, ట్రెజరర్ రమా దేవి,రంగారావు, కృష్ణ,మరియు కమిటీ సభ్యులు కామేశ్వరరావు,సత్తిబాబు, సాయిబాబ ు,స్వరూప ు,నాగమణి, ఆంజనేయులు,ఎలీసమ్మ, తదితరులు పాల్గొన్నారు



## యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి.

అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల, అక్షర కలం (ఏప్రిల్ 10):-

ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకే కాక శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగ దోహదపడుతున్నందున ప్రతి మనిషి జీవితంలో నిత్యం యోగ చేయడాన్ని ఒక భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో శుక్రవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి మరియు ఆయుష్ దినోత్సవ సంబరాల్లో ఉదయం గద్వాల ఐడిఓసి గార్డెన్ లో యోగ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కానుక యోగ అని, అనేక దేశాల ప్రజలు యోగను సాధన చేస్తుండడం మనకెంతో గర్వకారణం అన్నారు. యోగ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా ఏటా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తోందన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యోగ శిక్షకులు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ యోగను సాధన చేసేందుకు తమ వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ఆరేళ్ల చిన్నారి రష్విక చేసిన సూర్య నమస్కారాలు, యోగసనాలు అకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజు, డిపిఓ శ్రీకాంత్, సర్వే ఏడి నూకరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, యోగ శిక్షకులు, వైద్యాధికారులు, పలువురు వైద్యులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలానుగుణంగా ప్రజా సేవలు చేయడం ప్రతి ఒక్కరు సామాజిక భాద్యతగా తిసుకోవాలి:

చైతన్య పూరి డివిజన్ బిఆర్ఎస్అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ :






హైదరాబాద్ : ఏప్రిల్ 10,( అక్షర కలం న్యూస్ ):

కాలానుగుణంగా ప్రజలకు సేవలుచేయడం ప్రతి ఒక్కరు సామాజిక భాద్యతగా తిసుకోవాలని చైతన్య పూరి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేశ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు చైతన్య పూరి డివిజన్ లోని బాబు కాంప్లేక్స్ చౌరస్తాలో మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చే చలి వేంద్రాన్ని తోట మహేశ్ స్వతాగా ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట మహేశ్ మాట్లాడుతూ, ఆకలితో, దాహంతో ఉన్నవారికిసేవలు చేయడం మానవ ధర్మం అని అన్నారు. నీటితో పాటు ఆయన మజ్జీగ ప్యాకెట్లు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్, రమేష్, రాజు, సాయి, మల్లేశ్, శ్రీను, పి. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు: దామరగిద్ద ఎస్ఐ రాజు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సయ్యద్, ఏప్రిల్,10)



మండలం, వత్తుగుండ్ల గ్రామానికి చెందిన గొల్ల మల్లేష్ (తండ్రి: లక్ష్మప్ప) ఈరోజు తెల్లవారుజామున ఉద్యోగ నిమిత్తం వత్తుగుండ్ల నుంచి నారాయణపేటకు బైక్‌పై వెళుండగా, రోడ్డుకు అడ్డంగా వేసిన వాటర్ పైప్ కారణంగా ప్రమాదానికి గురయ్యాడు. పైప్‌కు సపోర్ట్‌గా గుండు రాయి ఉంచడం వల్ల వాహనం అదుపు తప్పి మల్లేష్‌కు రక్త గాయాలు అయ్యాయి.ఈ ఘటనకు కారణం అదే గ్రామానికి చెందిన నడిమింటి కోతి వెంకటప్ప (తండ్రి: తిప్పన్న) అని పోలీసులు తెలిపారు. ఆయన రోడ్డుకు అడ్డంగా ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకుండా పైప్ వేయడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు.ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సంబంధిత వ్యక్తిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.రోడ్లపై ఎటువంటి పనులు చేసినా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని హెచ్చరిక బోర్డులు, సూచనలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

### ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ.

### ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవాలి.

### వడదెబ్బకు గురైతే తగిన చికిత్స అవసరం.

### జాగ్రత్తలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



గద్వాల,(ఏప్రిల్ 10):-

భారత వాతావరణ శాఖ (ఐఎండి) హైదరాబాద్ వారి సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉన్నందున, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నేటి నుండి 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజలు తగినంతగా ద్రవ పదార్థాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలని సూచించారు. ఓఆర్ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు, ఉప్పు-చక్కెర ద్రావణం వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదన్నారు. ఇంటి వద్ద ఓఆర్ఎస్ తయారీ కోసం ఒక లీటర్ తాగునీటిలో ఆరు టీ స్పూన్లు చక్కెర, అరకప్పు టీ స్పూన్ ఉప్పు కలిపి బాగా కలపాలని తెలిపారు. ప్రయాణాల సమయంలో తప్పనిసరిగా తమ వెంట తాగునీటిని తీసుకెళ్లాలని చెప్పారు. పుచ్చకాయ, ఖర్బూజ, కమలాలు, ద్రాక్ష, అనాసపండు, దోసకాయలలో నీటి శాతం అధికంగా ఉన్నందున ఇలాంటి సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలని సూచించారు.ఎండలో బయటకు వెళ్లేటప్పుడు సన్నగా ఉండే లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించాలని, తలకు గొడుగు, టోపీ, తువాలు వంటివి వినియోగించి ఎండ తగలకుండా చూసుకోవాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించడం అవసరమని పేర్కొన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండి, గాలి సరఫరా ఉన్న చల్లని ప్రదేశాలలో ఉండాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయట పనులు చేసుకోవాలని, వంటగదిలో తగినంత గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. టీవీ, రేడియో, పత్రికల ద్వారా ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే నీడ పట్టున ఉండాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో వంట చేయడం కూడా తగ్గించాలని సూచించారు. మద్యం, టీ, కాఫీ, సోడా వంటి పానీయాలు మరియు అధిక చక్కెర కలిగిన పానీయాలు తీసుకోకూడదన్నారు. అధిక ప్రోటీన్, ఉప్పు, మసాలా, ఆయిల్ ఉన్న ఆహారాలను తగ్గించి, సాధారణ ఆహారాన్ని తీసుకోవాలన్నారు.హీట్ వేవ్ కారణంగా వికారం, వాంతులు, వేడిగా మరియు పొడిగా ఉన్న చర్మం, శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ (104ఎఫ్) వరకు పెరగడం, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, మూర్ఛ, కండరాల బలహీనత, గుండె వేగంగా కొట్టుకోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. అలాగే గందరగోళం, ఆందోళన, అసహనం, అసమతుల్యత, ఫిట్స్, కోమా వంటి మానసిక మార్పులు కూడా కలగవచ్చని పేర్కొన్నారు. ఈ లక్షణాలలో ఏవైనా కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.అధిక మాంసకృతులు కలిగిన ఆహారాన్ని తినవద్దన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ద్రావణాలు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచిందని తెలిపారు. అలాగే ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.పని ప్రదేశంలో యజమానులు తమ కార్మికుల కోసం చల్లని తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అదనపు కార్మికులను తీసుకుని ఉన్న కార్మికులపై పని భారాన్ని తగ్గించవచ్చన్నారు. గర్భిణీ కార్మికులు, అనారోగ్యంతో ఉన్న కార్మికులు వేడిలో పనిచేయడం గురించి వైద్యులతో చర్చించాలన్నారు. అస్వస్థతకు గురైన వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. వడదెబ్బకు గురైన వారికి శరీర ఉష్ణోగ్రత పెరగడమే కాక ఆందోళన, కండరాల బలహీనత, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం, వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ఎండలో పనిచేయకూడదన్నారు. వడదెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి, నీటితో శరీరాన్ని తుడవాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తులకు చికిత్స అందించేందుకు 108 కు ఫోన్ చేయవచ్చన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరపున సంబంధిత శాఖల అధికారులు వైద్య సేవలు అందిస్తారన్నారు. జిల్లావాసులు ఈ సలహాలు, సూచనలను పాటించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఉన్నత లక్ష్యాలే విజయానికి తొలి అడుగు -కలెక్టర్ పి. ప్రావీణ్య .

### 9--12 తరగతులే జీవితానికి కీలకం

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..





విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం పఠాన్ చెర్వు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్ తర్వాత ఉండే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధమవ్వాలని సూచించారు. విద్యార్థి జీవితంలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అత్యంత కీలక దశగా పేర్కొన్నారు. ఈ సమయంలో కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా చీజుజు, జీజుజు ~ాంజుఖఅఎవం, జూావీజజు వంటి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నదని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతిష్టాత్మక కళాశాలల్లో సీట్లు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జీవితంలో ఎదురయ్యే అవాంతరాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని, కష్టపడే వారికి విజయమే ప్రతిఫలమని కలెక్టర్ పేర్కొన్నారు. చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని ఆమె వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసినచపాతీ మేకింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భనలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కామధేను ఫౌండేషన్ ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు .

## మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,10)

ఉట్కూర్ మండల కేంద్రంలో ఈరోజు మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని అనేక యువజన సంఘంల సభ్యులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ అనుసంధానం ద్వారా యువజన సంఘాలకు అనేక అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని అంబేద్కర్ యూత్, గాంధీ యూత్, సర్దార్ నగర్ యూత్, పాత పేట్ యూత్, శ్రీనివాస యూత్,



శివాజీ యూత్, లాల్ బహదూర్ యూత్ లకు క్రీడా సామగ్రిని అందజేశారు. గ్రామ సర్పంచ్ రేణుక భారత్ గారు మాట్లాడుతూ, మేరా యువభారత్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా గర్వకారణం అని, గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పలు యువజన సంఘాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు చేయడంతో యువజన సంఘాలను బలోపేతం చేసి, వారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తాయని ఆయన ప్రశంసించారు. అలాగే జిల్లా వాలి బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగదీష్ గౌడ్ గారు మాట్లాడుతూ యువత డ్రగ్స్, మద్యానికి,బానిస కాకుండా యువకులు క్రీడాలలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కృష్ణయ్య గౌడ్ ,శివరామరాజు, ఉప సర్పంచ్ రమేష్ , సందాపురం రవి, కొండన్ గోపాల్, కొక్కు గౌతమ్, భానుచందర్, నరసింహ ,కొక్కు మల్లేష్, నరేష్ గౌడ్, బండి అశోక్, గోవర్ధన్ గౌడ్ ,తరుణ్, హరి,రాజేష్,సుమన్, భాస్కర్ పెద్దలు పాల్గొన్నారు.

## పల్లె దవాకాణ లో యోగ శిక్షణ విజయవంతం;

### - గ్రామ సర్పంచ్, గాదం పెద్ద పుల్లయ్య;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,10)

నారాయణపేట జిల్లా, మరికల్ మండల కేంద్రంలోని రాకొండ గ్రామంలోని పల్లె దవాఖానలో యోగ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గాదం పెద్ద పుల్లయ్య, వైద్యురాలు డాక్టర్ అర్చన, సూపర్వైజర్ మంజుల, ఎంఎన్ఎం, జి.మంజుల మరియు ఆశ కార్యకర్తలు రమ్య, భారతి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,, మహిళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరహరి ,తదితర నాయకులు యువకులు పాల్గొన్నారు.

కార్యక్రమ వివరాలు ;

రాకొండ గ్రామంలో పల్లె దవాఖాన (రూరల్ క్లినిక్) ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తున్నారు; ఇక్కడ ఆశా కార్యకర్త, అంగన్వాడీ కేంద్రం వంటి పోషణ సౌకర్యాలు కూడా ఉన్నాయి. పల్లె దవాఖానలో వైద్యులు, నర్సులు, ఎంఎల్హెచ్పీ, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు, ఇలాంటి యోగ క్యాంపులు ప్రజా ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కీలకమైనవిగా పరిగణిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని పేదలు, మహిళలు, సులభంగా ఉచిత వైద్య సలహాలు, పరీక్షలు పొందే అవకాశం కల్పించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955